జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 22 | జనవరి | 2025 ◆ పేజీలు : 6

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్




2లో...





ఎన్నిక ఏకపక్షమే అంటున్న విశ్లేషకులు

అనుభవానికే మొగ్గు చూపనున్న కార్మికులు

బదిలీలలో పెరిగిన హరిప్రసాద్ ఫాలోయింగ్

# కార్మికుడి చూపు... హరిప్రసాద్ వైపు...

2లో..

◆ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి

పేపర్ ఉత్పత్తి రంగాలలో అగ్రగామిగా నిలిచిన సారపాకలోని ఐటీసీ పిఎస్పీడీ సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు సార్వత్రిక ఎన్నికల సంగ్రామాన్ని తలపిస్తున్నాయి. పోలింగ్ తేదీ జనవరి 31 సమీపిస్తుండడంతో అసెంబ్లీ ఎన్నికలను తలదన్నే రీతిలో ప్రచారాల హెూరు, హెూర్డింగుల జోరు, వ్యూహ ప్రతి వ్యూహాలు. ఎత్తులకు పై ఎత్తుగా పోటీలో నిలిచే కార్మిక సంఘాల నాయకులు తమ గెలుపు బహుటా ఎగరవేసేందుకు ఓటు హక్కు ఉన్న కార్మికుల ఇంటిని దర్శిస్తూ వారిని మచ్చిక చేసుకునేందుకు వివిధ రకాలుగా తమదైన శైలిలో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అయితే గత ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందిన టిఎన్టియుసి ఈసారి సైతం గెలుపు జెండాను ఎగరవేసేందుకు సిద్ధమవుతోంది ఈ తరుణంలో ఐటీసీలో జరగబోయే ఎన్నికలపై ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం......

---

## ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నించేదే ప్రజాజ్యోతి దినపత్రిక



డిఎస్పి అబ్దుల్ రెహమాన్

ప్రజా జ్యోతి ఆధ్వర్యంలో ఉచితంగా హెల్మెట్ల పంపిణీ

**కొత్తగూడెం క్రైమ్, జనవరి 21 ప్రజాజ్యోతి:**

ప్రజా సమస్యలపై ఎక్కుపెట్టిన భాణం లా ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నించే గొంతుకగా వెలుగొందుతున్న ప్రముఖ దినపత్రిక ప్రజా జ్యోతి అని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మాలోత్ అశోక్ ఆధ్వర్యంలో 30 హెల్మెట్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా

మిగతా 2లో...

## ప్రారంభమైన ప్రజాపాలన గ్రామసభలు

మొదటి రోజు 12 గ్రామపంచాయతీలలో పూర్తి



2లో...

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆన్ని ఏర్పాట్లు చేయాలి ..

**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 21 (ప్రజా జ్యోతి ):**

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను ఆదేశించారు,మాగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన రిపబ్లిక్ డే వేడుకలకు సంబంధించి సమావేశంలో మాట్లాడుతూ ప్రగతి మైదానంలో ఆన్నిఏర్పాట్లు చేయాలని ఆన్నారు, స్టేజి ఏర్పాట్లు తో పాటు విద్యా శాఖ ద్వారా కల్చరల్ ప్రోగ్రామ్స్ నిరంతర విద్యుత్ తో పాటు త్రాగునీరు, సౌండ్ ప్రూఫ్ జనరేటర్ ను అందుబాటులో ఉంచాలని అదేవిదంగా బారికేటింగ్ పటిష్టంగా చేపట్టాలని అలాగే ఎంట్రీ,ఎగ్జిట్ గేట్స్ వద్ద వచ్చే అతిధులు,ప్రజలు ఇబ్బందులు పడ కుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పిల్లల సంస్కృతిక ప్రదర్శనలు,పోలీస్ గౌర వందనం సమయాపాలన ఉండాలని సూచించారు. అదేవిదంగా అంబు లెన్సు, అగ్నిమాపాక సిబ్బంది అందుబాటులో ఉండాలని, గట్టి పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయాలని అన్నారు, ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు గోపాల్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలిచి ప్రశ్నించేదే ప్రజాజ్యోతి దినపత్రిక



(మొదటి పేజీ తరువాయి... )

పాల్గొన్న కొత్తగూడెం డిఎస్పి మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా పనిచేసే పత్రికలని ఇలాంటి పత్రికల ద్వారా ప్రజలను అన్ని రంగా లలో చైతన్య పరచవచ్చని అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను దృష్టిలో ఉంచుకుని వాహనదారులకు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు దూర దృష్టితో ఆలోచించి పలు వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లు అందించడం ప్రజాజ్యోతి యాజమాన్యానికి, కొత్తగూడెం సిబ్బందికి పోలీస్ శాఖ తరుపున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. భద్రతా వారో త్సవాలు ప్రజాజ్యోతి పత్రికా విలేకరులు భాగస్వామ్యమై వారి కర్తవ్యాన్ని నిర్వ ర్తించడం ఎంతో శుభపరిణామం అన్నారు. హెల్మెట్ ధరించడం శిరో భారం కాదని మనిషి ప్రాణానికి సంజీవని లా కాపాడుతుందని అన్నారు. అమ్మ జన్మ నిస్తే భద్రత పునర్జన్మనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రి టౌన్ సి ఐ శివ ప్రసాద్, ట్రాఫిక్ ఎస్ ఐ కె. నరేష్, ఎస్ ఐ మధార్, ఎ ఎస్ఐ రఫి పత్రిక యూని యన్ల బాధ్యులు కళ్లోజి శ్రీనివాస్, ఇమంది ఉదయ్ కుమార్, ఎర్పుల సుధాకర్, యెర్రా ఈశ్వర్, మహమ్మద్ షఫీ, తెలంగాణ సురేష్, బి ఆర్ ఎస్ నాయకులు నవతన్, ప్రజాజ్యోతి సిబ్బంది సీమకుర్తి రామ కృష్ణ, మొగిలిపాక మొరళి కృష్ణ , గుర్రం సురేందర్, రవి వర్మ, చౌహాన్,నరేష్, తోటకూరి జయంత్ కుమార్, బత్తుల రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ప్రజా పాలన గ్రామసభలు

**పాల్వంచ, జనవారి21(ప్రజా జ్యోతి ):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26వ తేదీ నుండి నాలుగు పథకాలను అమలు చేయబోతుంది అని అందుకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా గ్రామ సభలలో చేపట్టటం జరుగు తుందని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు గారు అన్నారు, జగన్నాథ పురం గ్రామపంచాయతీ ప్రజా పాలన గ్రామసభలలో పాల్గొని మాట్లాడడం జరిగింది ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఉపాధి హామీ పథకం లో 2023-24 సంవత్సరంలో 20 రోజులు పని చేసిన భూమిలేని కూలీ కుటుంబాలకు కు 12 వేల రూపాయలు అందించడం,రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరాకు 12వేలరూపాయలు కొత్త రేషన్ కార్డుల జారి అదనపు కుటుంబ సభ్యులను చేర్చడం ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారులను గుర్తించడం జరిగింది, ఈ రోజు జరిగిన గ్రామసభలలో మండల ప్రత్యేక అధికారి తిరుప తయ్య గారు,ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి గారు, తహసిల్దార్ వివేక్ గారు,ఎంపీఓ నారాయణ గారు,ఏవో శంభోశంకర గారు, ఏపీవో రంగా,ఏపిఎం రాంబాబు,ఆర్ఐ హచ్చ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికా రులు,కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.



# కార్మికుడి చూపు... హరిప్రసాద్ వైపు...

**◆ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి**

**ఎన్నిక ఏకపక్షమే అంటున్న విశ్లేషకులు**

**అనుభవానికే మొగ్గు చూపనున్న కార్మికులు**

**బదిలీలలో పెరిగిన హరిప్రసాద్ ఫాలోయింగ్**

**పేపర్ ఉత్పత్తి రంగాలలో అగ్రగామిగా నిలిచిన సారపాకలోని ఐటీసీ పిఎస్పీడీ సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు సార్వత్రిక ఎన్నికల సంగ్రామాన్ని తలపిస్తున్నాయి. పోలింగ్ తేదీ జనవరి 31 సమీపిస్తుండడంతో అసెంబ్లీ ఎన్నికలను తలదన్నే రీతిలో ప్రచారాల హెూరు, హెూల్డింగుల జోరు, వ్యూహ ప్రతి వ్యూహాలు. ఎత్తులకు పై ఎత్తుగా పోటీలో నిలిచే కార్మిక సంఘాల నాయకులు తమ గెలుపు బహుటా ఎగరవేసేందుకు ఓటు హక్కు ఉన్న కార్మికుల ఇంటిని దర్శిస్తూ వారిని మచ్చిక చేసుకునేందుకు వివిధ రకాలుగా తమదైన శైలిలో ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అయితే గత ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందిన టిఎన్టియుసి ఈసారి సైతం గెలుపు జెండాను ఎగరవేసేందుకు సిద్ధమవుతోంది ఈ తరుణంలో ఐటీసీలో జరగబోయే ఎన్నికలపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం......**

పేపర్ ఉత్పత్తి రంగాలలో అగ్రగామిగా నిలిచిన సారపాకలోని ఐటీసీ పిఎస్పీడీ సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్ని కలు సార్వత్రిక ఎన్నికల సంగ్రామాన్ని తలపిస్తున్నాయి. పోలింగ్ తేదీ జనవరి 31 సమీపిస్తుండడంతో అసెంబ్లీ ఎన్నిక లను తలదన్నే రీతిలో ప్రచారాల హెూరు, హెూల్డింగుల జోరు, వ్యూహ ప్రతి వ్యూహాలు. ఎత్తులకు పై ఎత్తుగా పోటీలో నిలిచే కార్మిక సంఘాల నాయ కులు తమ గెలుపు బహుటా ఎగరవే సేందుకు ఓటు హక్కు ఉన్న కార్మికుల ఇంటిని దర్శిస్తూ వారిని మచ్చిక చేసుకు నేందుకు వివిధ రకాలుగా తమదైన శైలిలో ప్రయత్నాలు కొనసాగిస్తు న్నారు. అయితే గత ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందిన టిఎన్టియుసి ఈసారి సైతం గెలుపు జెండాను ఎగరవేసేందుకు సిద్ధమవు తోంది.

### అనుభవానికే మొగ్గు ...

పేపర్ ఉత్పత్తి కర్మాగారమైన ఐటీసీలో మొట్టమొదటిసారిగా కార్మిక చట్టాలకు లోబడి 1980లో తొలిసారి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహిం చగా నాటి ఎన్నికలలో ఎంప్లాయిస్ యూనియన్ విజయం సాధించింది. అనంతరం 1983లో టిఎన్టియుసిని విజయం విచారించగా తిరిగి 1985లో మరోసారి ఎంప్లాయిస్ యూనియన్ గెలుపు జెండాను ఎగరవే సింది. అనంతరం 1989, 93, 95 ఎన్నికలలో వరుసగా టిఎన్టియుసి గెలు పొందగా 1999లో తొలిసారి ఐఎ న్టీయూసీ ఐటీసీలో గెలుపు జెండా ఎగర వేసింది. అనంతరం 2002లో టిఎ న్టియుసి, 2006, 09లో ఐఎన్టీయూసీ గెలుపొందగా, 2013లో టిఎన్టియుసి, 2017లో ఐఎన్టీయూసీ గెలవగా, 2020లో జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో టిఎన్టియుసి అభ్యర్థి కనకమెడల హరిప్రసాద్ 188, ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడం విశేషం. మొత్తంగా 13 సార్లు ఐటిసి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్ని కలు జరగగా ఇందులో 2 సార్లు



ఎంప్లాయిస్ యూనియన్, 4 సార్లు ఐఎ న్టీయూసీ, 7సార్లు టిఎన్టియుసి యూని యన్లు గెలుపొందాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం జనవరి 31న జరగ బోయే 14వ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో ఐ టి సి కార్మికులు 7సార్లు గెలుపొందిన అనుభవం ఉన్న టిఎ న్టియుసివైపే మొగ్గు చూపుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

### బదిలీల చూపు హరివైపు...?

ప్రస్తుతం ఓటర్ల హక్కు కలిగిన కార్మి కుల నాడిని పరిశీలిస్తే మళ్లీ ఐటీసీలో టిఎన్టియుసికే కార్మికులు పట్టాన్ని కట్టే అవకాశం ఉన్నట్లు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుత ఎన్నిక లలో కీలకంగా మారిన బదిలీ కార్మి కులు సైతం టిఎన్టియుసికే తమ మద్దతు పలుకుతుండడం విశేషంగా చెప్పుకో వచ్చు. నాడు టిఎన్టియుసి పోరాట ఫలి తంగానే బదిలీ కార్మికులకు ఎన్నికలలో పాల్గొనే ఓటు హక్కు లభించడంతో పాటు 2013లో జరిగిన 11 వ వేతన ఒప్పందంలో 70 మందికి పైగా బదిలీ లను పర్మినెంట్ చేయగా, 2020 లో జరిగిన 13వ వేతన ఒప్పందంలో 36 మందిని పర్మిట్ చేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు. తిరిగి టిఎ న్టియుసి ఆధ్వర్యంలోనే బదిలీలకు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని బలంగా నమ్ముతున్నారు.

### హరికి పెరిగిన ఫాలోయింగ్....

ప్రస్తుతం గుర్తింపు కార్మిక సంఘం నాయకుడిగా కొనసాగుతున్న తనక మేడల హరిప్రసాద్ కు తాత్కాలిక, బదిలీ పర్మినెంట్ కార్మికులలో మంచి ఫాలోయింగ్ ఉందని చెప్పవచ్చు. నిత్యం కార్మికులకు అందుబాటులో ఉండడంతో పాటు, ప్రతి కార్మికుడిని ఆత్మీయంగా పలకరించే వ్యక్తిత్వం, సౌమ్యుడిగా, వివాదరహితుడిగా కార్మి కపక్షపాతిగా పేరు గడిచిన హరిప్ర సాద్ 2020 లో జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో జరిగిన 188 ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొం దడం ఆయన చరిష్మాకు నిదర్శనమని అప్పట్లోనే కార్మికకులు కితాబు ఇచ్చారు. గెలిచిన నాటి నుంచి తనదైన శైలి లో కార్మికుల పక్షాన నిలబడి మెరు గైన మెడికల్ స్కీం, మంచి వేతన ఒప్పం దంతో పాటు, రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీం, అత్యాధునిక హంగులతో ఎంప్లాయిస్ కోటర్స్ ఫేస్ టు, తదితర అంశాలపై యాజమాన్యంతో కొట్లాడి సాధించిన హరిప్రసాద్ కు క్రమక్ర మంగా కార్మికులలో ఫాలోయింగ్ పెరుగుతూ వస్తుంది.

### ఆకట్టుకుంటున్న హామీలు...

ప్రస్తుతం ఎన్నికల తేదీ సమీపిస్తుండ దంతో టిఎన్టియుసి ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టో కార్మికులను ఆక ట్టుకుంటుందని తెలుస్తుంది. ముఖ్యంగా కార్మికుని కుటుంబానికి 100% మెడికల్, తల్లి తండ్రులు, రిటైర్ కార్మికులకు మెడికల్ గ్రూప్ ఇన్సూ రెన్స్ అంతేకాకుండా టెక్నికల్ డిపా ర్ట్మెంట్స్లో ప్రస్తుతమున్న అన్ని గ్రేడ్లను E-1గా అప్‌గ్రేడ్ చేయటం. ఇతర డిపా ర్ట్మెంట్స్ లో అత్యధికంగా అప్డేడేషన్స్ ను తీసుకురావటం, డిపెండెంట్ జాబుల పునరుద్ధరణ, 10 లక్షల రిటై ర్మెంట్ బెనిఫిట్ స్కీమ్, ఎంప్లాయిస్ కాలనీ అవకాశం దొరకనివారికి ప్రత్యేక హౌస్ రెంట్ అలవెన్స్ తదితర హామీల పట్ల కార్మికులు హర్షతీరేఖా లను వ్యక్తం చేస్తున్నారు.



# గ్రంధాలయాలు నిరుద్యోగులకు విజ్ఞాన బాండగారాలు

### –ఇల్లందులో పిఓ విస్తృత పర్యటన





**ఇల్లందు, జనవరి 21, ప్రజాజ్యోతి:**
గ్రంధాలయాలు నిరుద్యోగులకు విజ్ఞాన బాండగారాలు అని ఐటిడిఏ పిఓ బి. రాహుల్ అన్నారు. మంగళవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నేడు ప్రారంభం కానున్న ఇల్లందు గ్రంధాలయాన్ని పిఓ పరిశీలించారు. గ్రంధాలయంలోని గదులను పాఠకుల కోసం ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ ఉత్సాహవంతులైన నిరుద్యోగ యువతీ, యువకులకు డీఎస్సీ, ఎస్సై, పోలీస్, ఇతర గ్రూపులకు సంబంధించిన నాలెడ్జి పెంపొందించుకోవడానికి న్యూస్ పేపర్లు, సంబంధించిన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని సూచించారు. నిరుద్యోగ యువతి, యువకులు, పాఠకుల కోసం ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంధాలయం కోసం సరఫరా చేసిన పుస్తకాలు సక్రమంగా పాఠకులకు అందుబాటులో ఉండే విధంగా అమర్చాలని, నిరుద్యోగులైన యువతీ యువకులు, పాఠకులు వారు అడిగిన గ్రూపులకు సంబంధించిన పుస్తకాలు, పేపర్లు అడిగిన వెంటనే అందజేయాలన్నారు. గ్రంథాలయాన్ని ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఈనెల 22న గ్రంథాలయం ప్రారంభిస్తున్నందున 26నుంచి అందరికీ అందుబాటులో ఉండేలా ప్రతి రోజూ గ్రంథాలయం తెరిచి ఉండాలని, గ్రంథాలయంలోని పుస్తకాలు, మెటీరియల్ పూర్తిస్థాయిలో అమర్చిన తర్వాత దానికి సంబంధించిన ఫోటోలు తనకు పంపించాలని లైబ్రేరియన్ రుక్మిణికి ఆదేశించారు. అనంతరం సుదిమళ్ళలోని యుఆర్జెసి కళాశాలను సందర్శించి కళాశాలలో జరుగుతున్న మైనర్ రిపేర్ పనులను ఆయన పరిశీలించి, టాయిలెట్లకు సంబంధించిన డోర్లు, కరెంటు పనులు, ఓవర్ హెడ్ ట్యాంక్ నుంచి కనెక్షన్ ఇస్తున్న పైపు లైన్ పనులు ఈనెల 25 వరకు పూర్తయ్యేలా చూడాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఇంటర్మీడియట్ తరగతి గదిని పరిశీలించి విద్యార్థినిలతో మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతిరోజు క్లాసులు అటెండ్ కావాలని, బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని, జీవితంలో పైకి రావడానికి మనసులో ఒక గోల్ ఏర్పాటు చేసుకొని అనుకున్నది సాధించాలని సూచించారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేసి నూతనంగా ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం ప్రతిరోజు పిల్లలకు వంట చేసి పెట్టాలని, వంట చేసే సిబ్బంది పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం కళాశాలలోని వంటగది, స్టోర్ రూమ్, ఇతర రూములను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్సిఓ నాగార్జున రావు, ఏటీడీఓ రాధమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఏఈ సాలార్, రాజు, లైబ్రేరియన్ రుక్మిణి, ప్రిన్సిపాల్ మాధవి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో క్షయ వ్యాధి పై అవగాహన





**టేకులపల్లి, జనవరి21,ప్రజాజ్యోతి:**
మండలంలోని సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి డా. కందుల దినేష్ ఆధ్వర్యంలో భారతదేశంలో ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం నిక్షయ్ షివిర్ లో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ బద్దుతండా ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని బద్దు తండా, నంద్యాతండా, మద్దిరాల గుంపు , అబ్బిరెడ్డిగూడెం, తుమ్మలచెలక, అందుగులగూడెం, కుంటల్ల ,ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలకు క్షయ వ్యాధి పై పూర్తి అవగాహన కల్పించి అనుమానితులను పరీక్షించి వ్యాధి నిర్ధారణ చేయడానికి ఇక్కడే ఖరీదైన డిజిటల్ ఎక్సరే పరీక్షలు చేసి సి బి నాట్ పరీక్ష కొరకు తెమడ శాంపిల్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ క్షయ నివారణ విభాగ అధికారి డాక్టర్ విష్ణు జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ బాలాజీ నాయక్ గారితో కలిసి కార్యక్రమం జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు . దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన క్షయ వ్యాధి తీవ్రంగా ఉన్న 347 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలు ఉన్నాయని అందులో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకటి అని కాబట్టి క్షయ వ్యాధిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ చర్చించుకుని అవగాహన పెంచుకొని దానిని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని ఈ సందర్భంగా కోరారు లేనిచో క్షయ వ్యాధి బారిన పడి మరణం పొందిన జాబితాలో మనతో పాటు మన కుటుంబ సభ్యులు కూడా ఉండే అవకాశం ఉందని హెచ్చరిస్తూ వ్యాధి లక్షణాలు అయిన 15 రోజులకు మించి దగ్గు, జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం, ఆయాసం, అలసట, తెమడలో రక్తం పడటం ,మెడ చుట్టూ చంకలో గజ్జల్లో గడ్డలు వంటి ప్రధాన లక్షణాలు ఉన్నవారు గతంలో క్షయ వ్యాధికి మందుల వాడిన వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు 60 సంవత్సరాలు పైబడిన వారు ఈ వందరోజుల నిక్షయ్ షివిర్ కార్యక్రమంలో పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని నిర్ధారణ జరిగితే ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులతో వ్యాధిని తగ్గించుకొని తద్వారా మరణాన్ని నివారించు కోవడంతో పాటు కుటుంబ సభ్యులకు, సమాజంలోని ఇతరులకు క్షయ వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని తద్వారా ఈ వ్యాప్తిని భారత సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించడం సాధ్యపడుతుందని అన్నారు.అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తుడికి వ్యాధి తగ్గేవరకు నిరంతర సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు పోషకాహార నిమిత్తం మందులు వాడే కాలానికి ప్రతి నెల 1000 రూపాయలు పేషంట్ బ్యాంక్ ఖాతాలో వేయడం జరుగుతుంది అని పై సౌకర్యాలు ప్రైవేట్ దవాఖానాలో లభించవు, చాలా ఖర్చుతో కూడుకున్నవి కాబట్టి ప్రభుత్వ వైద్యశాలలో లభించే పై ఉచిత సేవలను ఉపయోగించుకొని క్షయ వ్యాధిని అంతమొందించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వెంకటేష్, రేడియాలజిస్ట్ లహరి, టీబి అలర్ట్ ఇండియా నుండి వెంకటేశ్వర్లు , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి , పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, సూపర్వైజర్లు గుజ్జ విజయ , కౌసల్య సింగ్ , పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు , మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి, ఏఎన్ఎం స్వప్న, క్షయ వ్యాధి నివారణ ఇల్లందు డివిజన్ అధికారులు కృష్ణవేణి , శిరీషా , శంకర్ , సర్వన్ పాల్గొన్నారు.

# బైక్ పై నుంచి పడి మహిళ తలకు బలమైన గాయం

**టేకులపల్లి, జనవరి 21,ప్రజాజ్యోతి :**
మండలంలోని మంగళితండా సమీపంలో రోడ్డు మధ్యలో ఉన్నటువంటి గుంటలో బైకు పడడంతో గొగ్గల భారతమ్మ క్రింద పడటంతో తలకు బలమైన గాయం తగిలిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకా రం అళ్లపల్లి మండలం ఇప్పనపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్ గొగ్గల భారతమ్మ తన తమ్ముడితో కలిసి బైక్ పై టేకులపల్లి పని నిమిత్తం రావడం జరిగిందని తెలిపారు. అదే బైక్ పై తిరిగి వెళుతుండగా మంగళి తండా సమీపంలో రోడ్డుపై ఉన్న గుంటలో బైక్ పడడంతో వెనకాల కూర్చున్న ఆమె ఎగిరి రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయం కావడం వలన ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆమెను చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు అని స్థానికులు తెలిపారు.



# పివైఎల్ జిల్లా కమిటీ నూతన సభ్యులుగా తోటకూర సతీష్

**టేకులపల్లి,జనవరి 21,ప్రజాజ్యోతి:**



పివైఎల్ రెండు జిల్లా కమిటీలు ఇప్పటివరకు రెండు కమిటీలు గా పనిచేసిన పివైఎల్ కమిటీని మంగళవారం ఉమ్మడి సమావేశంలో పివైఎల్ ను ఓకే తాటి గా ఐక్యత చేయడం జరిగిందని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్ తెలిపారు. మంగళవారం ఇల్లం దు ఐఎఫ్టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా నూతన కమిటీని 21 మంది సభ్యులతో ఏర్పాటు చేశారు. నూతన కమిటీలో టేకులపల్లి మండ లం కార్యదర్శిగా పనిచేస్తున్న తోటకూర సతీష్ ను కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నారు .

# నేడు జరిగే రెండు పివైఎల్ ఐక్యత సభను జయప్రదం చేయండి



**టేకులపల్లి, జనవరి 21,ప్రజాజ్యోతి :**
ఈ నెల 22 న యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో జరిగే రెండు ప్రగతిశీల యువజన సంఘాల విలీన ఐక్యత సభను జయప్రదం చేయాలని పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, జిల్లా నాయకులు తోటకూరి సతీష్ కోరారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాద విషసంస్కృతి కి వ్యతిరేకంగా పోరాడుతున్న రెండు సంఘాలు వేర్వేరు నిర్మాణాలు కలిసి ఉండడం వల్ల బలమైన యువజనోద్యమాన్ని నిర్మించలేక పోతున్నాం అని అన్నారు. కాబట్టి రెండు రాష్ట్ర కార్యవర్గాలు చర్చించుకుని జనవరి 22 న ఆలేరులో విలీన ఐక్యత సభ ఏర్పాటు చేసుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ సభలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ సభలో ముఖ్య వక్తలుగా టిపిటిఎఫ్ (టిపిటిఎఫ్) పూర్వ రాష్ట్ర కార్యదర్శి మైసా. శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ –న్యూడెమొక్రసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి. మధు,కే. గోవర్ధన్, బండారి. ఐలయ్య, జనార్దన్, తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని వారు తెలిపారు.

# కెఎటి ఒలింపియాడ్ లో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



**కొత్తగూడెం, జనవరి 21, ప్రజాజ్యోతి :**
పట్టణంలోని భజనమందిర్ రోడ్ లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు కెఎటి ఒలింపియాడ్ లో మంచి ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు. వెల్లడించిన ఫలితాలలో పాఠశాలకి చెందిన 31 మంది విద్యార్థులు కాష్ ప్రైజ్ తో పాటు, బంగారు పతకాలు, ప్రశంసపత్రాలు గెల్చుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ వి. యస్. ఎన్ మూర్తి తెలిపారు. 8వ తరగతికి చెందిన నక్క మెహల్ 2000 రూపాయల కాష్ ప్రైజ్, 6 వ తరగతికి చెందిన హర్ష ఉదయ రామ్, అలియా 1000 కాష్ ప్రైజ్ గెలిచారు. మిగిలిన 28 మంది విద్యార్థులు బంగారు పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను, వారి తలితండ్రులను అభినందించారు. అనంతరం పాఠశాల ఏజీఎం జయప్రకాష్, కోఆర్డినేటర్ వెంకట్ , డీన్ రామకృష్ణ, సీ– ఇంచార్జి హరికృష్ణ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి వేధింపులు ఆపాలి : అఖిల పక్షం



**ఇల్లెందు, జనవరి 21, ప్రజాజ్యోతి:** సింగరేణి వేధింపులు ఆపాలని కోరుతూ మంగళవారం జరిగిన గ్రామసభలో అఖిలపక్ష నాయకులు తహసీల్దార్ కోట రవికుమార్, విజయలక్ష్మి నగర్ కార్యదర్శి సందీప్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు, స్థానికులు మాట్లాడుతూ తాము తాతల కాలం నుండి ఇక్కడ నివసిస్తున్నామని, ప్రస్తుతం సింగరేణి అధికారులు నిర్బంధం విధిస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆరోపించారు. తమ ఇల్లు రిపేర్ కూడ చేసుకోనివ్వడం లేదని, ఇక్కడినుండి ఖాళీ చేయండని, ఇది సింగరేణి స్థలమని అభద్రతా భావాన్ని కలిగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, తిలక్ నగర్ మాజీ సర్పంచ్ దనసరి స్రవంతి, రాజు, ఎట్టి హరికృష్ణ, సిపిఎం జిల్లా నాయకులు నభి, సీపీఐ నాయకులు వెన్నంపల్లి శ్రీనివాస్, సదానందం, మాజీ ఉప సర్పంచ్ తాండ్ర నాగరాజు, క్లింట్ రోచ్, చాందావత్ రమేష్, గుళ్ళ సదయ్య, లాలు, సీసీ స్వర్ణలత, అంగన్వాడీ, వీఓఏ సుల్తానా, వెంకటరాజం, గుండేటి శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సిండికేట్ దందాకు అడ్డుకట్ట వేయాలి





**ఇల్లెందు, జనవరి 21, ప్రజాజ్యోతి:** ఇల్లెందులో మద్యం సిండికేట్ దందాను అడ్డుకట్ట వేయాలని కాంగ్రెస్ నాయకులు పడిదల నవీన్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, గిన్నారపు రవిలు మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అలవాటు పడిన బ్రాండెడ్ మందును బెల్ట్ షాపులకు తరలిస్తూ రూ.30నుంచి రూ.40దోచుకుంటున్నారన్నారు. అధిక కమిషన్లు వచ్చే చీఫ్ లిక్కర్లను ప్రజలకు అంటగడుతుండడంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, ధన దోపిడికి గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా చీఫ్ లిక్కర్లను నిషేధించాలని, బ్రాండెడ్ మందులను వైన్స్ లో అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రజలను దోచుకుంటున్న మద్యం సిండికేటుపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## నేడు ఇల్లందులో పొంగులేటి పర్యటన

### రూ. 40కోట్లతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, జనవరి 21, ప్రజాజ్యోతి:** రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు ఇల్లందులో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయడానికి వస్తున్నారని, మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నేడు సాయంత్రం 4 గంటలకు ఇల్లందు మండలం, పట్టణ పరిధిలో రూ. 30 కోట్లతో 24 ఏరియాలోని బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, జెకె కాలనీలో డిజిటల్ లైబ్రరీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రూ. 10కోట్లతో సుభాష్ నగర్ నుండి లలితాపురం వరకు బిటి రోడ్డు, 24 ఏరియాలో సిసి రోడ్లు, గోవింద్ సెంటర్ నందు ప్రైమరి హెల్త్ సెంటర్ కు శంకుస్థాపనలు చేయనున్నారన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట



**పాల్వంచ, జనవరి21 ప్రజాజ్యోతి:** రాష్ట్రంలోని రైతుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ళ , రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపికకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు ఏర్పాటు చేసింది. అందులో భాగంగా మొదటిరోజు మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం రైతు వేదిక వద్ద గ్రామ సభ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ రైతు శ్రేయస్సుకే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వున్నదని, రెండు లక్షల ఒకే దఫా రుణ మాఫీ, రైతులు పండించే సన్న బియ్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్, ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా, భూమిలేని పేద రైతులకు 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను చేపట్టిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు, రేషన్ కార్డులు మంజూరు, ఉచిత విద్యుత్ వంటి పథకాలను చేపట్టిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ తిరుపతి రావు, ఎండివో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీవో నారాయణ, ఏపీ ఎం రాంబాబు, కార్యదర్శి సాయిరాం, మాజీ జడ్పీటీసీ ఎర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, నాయకులు కోండం పుల్లయ్య, బానోత్ బాలాజీ నాయక్, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్, దారా చిరంజీవి, అజీత్, పాల్గొన్నారు.

# అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**పాల్వంచ, జనవరి 21 ప్రజాజ్యోతి:** తెలంగాణా రాష్ట్రంలోని అన్నీ వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా సాగిస్తున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణా ప్రభుత్వం ఈ నెల 26 తేదీ నుండి అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక కోసం వార్డు సభలు చేపట్టడం జరిగింది. మొదటి రోజు మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డు గడియకట్ట, 2 వార్డు పాత పాల్వంచ, 3 వార్డు నవ భారత్, 4 వార్డు సీతారాంపట్నం, 5 వార్డు సబ్ స్టేషన్ ఏరియా, 6 వార్డు వడ్డుగూడెం ప్రాంతాల్లో జరిగిన వార్డు సభల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారంటీలను ప్రకటించిందని, వాటిలో ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్ వంటి పథకాలను నిర్విఘ్నంగా అమలు చేస్తున్నదన్నారు. ఇటీవల రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరించాలని కొత్వాల కోరారు.

### కొత్వాలను సన్మానించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు

వార్డు సభల సందర్భంగా ఆయా ప్రాంతాల మహిళలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొత్వాలను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమీషనర్ కె సుజాత, మేనేజర్ ఎల్ వి సత్యనారాయణ, డి ఈ స్వరూపారాణి, ఏ ఈ రాము, టీపీఓ నవీన్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ స్వర్క్ ఆచార్యులు, కందుకూరి రాము, దారా చిరంజీవి, చింతా నాగరాజు, వాసుమళ్ల సుందర్ రావు, డిష్ నాగేశ్వరరావు, అజీత్, వజ్జల రాము, మాలోత్ కోటి నాయక్, బి బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై ప్రశ్నించే గొంతుక ఎఐటియుసి



**ఇల్లెందు, జనవరి 21, ప్రజాజ్యోతి:** కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా అని, ఎర్ర జెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని ఏఐటియుసి డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య అన్నారు. మంగళవారం స్థానిక జెకె సివిల్ డిపార్ట్మెంట్ వద్ద జరిగిన కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ పిట్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమించే సంఘం కేవలం ఎఐటియుసి అని, సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికులకు బ్యాంకు జీతాలు, మెడికల్ సౌకర్యం, పిఎఫ్ రికవరీ సింగరేణి లాబీల్లో వాటా ఇలా అనేక హక్కులు సాధించిన ఘనత ఎఐటియుసిదే అన్నారు. సింగరేణిలో గతంలో ప్రభుత్వ అనుబంధ సంఘాలు వచ్చాయని, కనుమరుగు అయినాయని, కాని ఎవరు వచ్చిన ఎవరు లేకున్నా ఎఐటియుసి ఎర్రజెండా నిరంతరం కార్మికులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. 105 సంవత్సరాలుగా కార్మికుల కోసం శ్రమిస్తున్నామన్నారు. ఈమధ్య కాలంలో ప్రభుత్వ అనుబంధ సంఘం పది సంవత్సరాలుగా అడ్రస్ లేని నాయకులు పలు పార్టీలలో పదవులు అనుభవించి ప్రభుత్వం పోగానే మరల అధికార పార్టీలో చేరి కార్మికుల కోసం పోరాడుతామని, వారి యూనియన్ లలో చేరండని, హక్కులు సాధిస్తామని నక్క వినయాలు వల్లిస్తున్నారని విమర్శించారు. గతంలో అధికార బిఆర్ఎస్ లో ఉండి ఏమి ఒరగబెట్టినారని ఎద్దేవా చేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కార్మికులపై ప్రేమ ఒలకబోస్తు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని, కార్మికులు వారి మాటలను నమ్మొద్దని కోరారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, నాయకులు ఎం. శ్రీనివాస్, పండు, లక్ష్మణ్, రాజలింగం, భావ్ సింగ్, తరుణ్, సురేష్, జగన్, గంగా, లీలావతి, జమున, ఎల్లమ్మ, సైదా, కనకతార తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలకై ముఖాముఖీ



**ఇల్లందు, జనవరి 21, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జీఎం వీసం కృష్ణయ్య ఆదేశాల మేరకు మంగళవారం కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసుడికి జియం కార్యాలయంలో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఈ సందర్భంగా జెకె 5 ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇల్లందు ఏరియా జెకె5 ఓసిలో కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసుడికి వారి కుటుంబ సభ్యులు, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్ని వివరాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత వైద్యపరీక్షల కొరకు పంపించి నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, ఇంచార్జ్ మేనేజర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ సుధాకర్, సాయి స్వరూప్, అపర్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ఎ జట్టుపై మీడియా బి జట్టు ఘన విజయం





**కొత్తగూడెం,జనవరి 21 ప్రజాజ్యోతి:** భద్రాద్రికొత్తగూడెం జిల్లా సింగరేణి ప్రకాశం స్టేడియంలో మంగళవారం జరిగిన స్నేహ పూర్వక క్రికెట్ మ్యాచ్ లో మీడియా ఎ జెట్టుపై మీడియా బి జట్టు ఘన విజయం సాధించింది. నిర్ణీత 12 ఓవర్ల మ్యాచ్లో మొదటి బ్యాటింగ్ ఎంచుకున్న మీడియా ఎ జట్టు 12 ఓవర్లలో ఆరు వికేట్లు కోల్పోయి 81 పరుగులు తీసింది. మొదటి నుంచి బి జట్టు బౌలింగ్ ఫీల్డింగ్ విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి ఎ జట్టు దూకుడికి కళ్లెం వేసింది. మాలోత్ గాంధీ తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థి జట్టుని తికమక పెట్టింది. ఎ జట్టులో కీలకమైన ఎస్ ఐ నరేష్‌ను విలేకరి రామును ఔట్ చేశారు. గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగిన బి జట్టు మొదట తడబడి కీలకమైన మూడు వికేట్లను కోల్పోయి కష్టాల్లో చిక్కుకున్న జట్టును దశరథ్ రజువా చక్కటి బ్యాటింగ్ తో పరుగుల వర్షం కురిపించారు. దాదాపు ఓటమి దశలో ఉన్న బి జట్టు టీమ్‌ను తన వంటి చేతితో గెలిపించారు. దీంతో నిర్ణీత 12 ఓవర్టలో నాలుగు వికేట్లు కోల్పోయి 11 ఓవర్లలో 82 పరుగులు చేసి విజ యం సాధించింది. విజయం సాధించడం పట్ల బి. జట్టు కెప్టెన్ లక్ష్మణ్, జట్టు కోచ్ సీమకుర్తి రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ కె. నరేష్ జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.



## శ్రీవిద్య ఉపాసకులు కొచ్చర్ల సురేష్ కు జాతీయ ప్రతిభ పురస్కారం



**కొత్తగూడెం, జనవరి 21 ప్రజా జ్యోతి:** వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ, తెలుగు అసోసియేషన్ అఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డు తానా నేత్రుత్వంలో ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లా విజయవాడనందు శ్రీశ్రీ కళావేదిక సంయుక్తంలో నిర్వహించిన తెలుగు కీర్తి అవార్డ్స్ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంకు చెందిన శ్రీవిద్యా ఉపాసకులు ఆధ్యాత్మిక గురువు డాక్టర్ కొచర్ల సురేష్ కుమార్ కి ఆధ్యాత్మిక సేవ విభాగంలో జాతీయ ప్రతిభ పురస్కారం అవార్డును అందజేసినట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ప్రధానన్యామూర్తి, రాజమండ్రి జిల్లా ఎస్పి ఢిల్లీ దూరదర్శిన్ డైరెక్టర్, ప్రసిద్ధ కవి పద్మవిభూషణ్ బోయి భీమన్న సతిమణి హైమావతి వివిధ రాష్ట్రాల ప్రముఖ కవులు న్యాయమూర్తులు, వైద్యులు, విద్యావేత్తలు రచయితలు ప్రభుత్వ అధికారులు పలువురు చేతుల మీదుగా అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. జాతీయ ప్రతిభ పురస్కారం అందుకున్న కొచ్చర్ల సురేష్‌ను కొత్తగూడెంలోని పుర ప్రముఖులు ఆధ్యాత్మిక గురువులు రాజకీయ నేతలు కుటుంబ సభ్యులు అభినందించారు.

## కలెక్టర్ జితేష్ పాటిల్ చేతుల మీదుగా టిఎస్ సిపిఎస్ ఇయు క్యాలెండర్ ఆవిష్కరణ



**పాల్వంచ,జనవారి 21(ప్రజా జ్యోతి ):** భద్రాద్రి జిల్లా టి ఎస్ సిపి ఎస్ ఇయు టేబుల్ క్యాలెండర్ ని భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ సముదాయం లో భద్రాద్రి జిల్లా కలెక్టర్ శ్రీ వి జితేష్‌పాటిల్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. యూనిఫైడ్ పెన్షన్ స్కీం (అప్స్ ) ని వ్యతిరేకిస్తూ మార్చిలో రాష్ట్రస్థాయి ధర్నా, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం టి ఎస్ సిపి ఎస్ ఇయు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సీపీస్ యూనియన్ ముఖ్య భాద్యులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ సీపీఎస్ కి వ్యతిరేకంగా గత 8 సంవత్సరాలుగా టి ఎస్ సిపి ఎస్ ఇయు చేసిన ఉద్యమాన్ని మరియు సాధించిన గ్రాట్యూటీని ఫ్యామిలీ పేషెంట్ ని గురించి వివరించడం జరిగింది . అలాగే రాబోయే ఏప్రిల్ ఒకటి నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న అప్స్ ని వ్యతిరేకిస్తూ టి ఎస్ సిపి ఎస్ సి యు ఆధ్వర్యంలో హైదరాబాదులో రాష్ట్రవ్యాప్త ధర్నా నిర్వహించబోతున్నట్టుగా దానికి దానికి సన్నాకంగా చేసే కార్యక్రమాల గురించి కార్యక్రమాల గురించి వివరించచారు. ఇకనుండి సిపిఎస్ యూనియన్ నినాదం నో సిపిఎస్–నో యుపిఎస్– ఓన్లీ ఓ పి ఎస్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ సిపి ఎస్ ఇయు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీ నివాస్ రెడ్డి తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ట్రెజరర్ జానీ మియా, జిల్లా ఉపాధ్యక్షుడు నాగు నాయక్ జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పాల్వంచ మండల అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా ముఖ్య బాధ్యులు రాంబాబు, కిరణ్, రాజేశ్వరరావు, మురళి, రఘురాం, సుందర్, నరసింహ రావులు పాల్గొన్నారు.

## ఆటో మోటార్ జిల్లా కమిటీ 17 మందితో ఎన్నిక- టియుసిఐ

### అధ్యక్షులుగా చంద్రశేఖర్, కార్యదర్శిగా పాయం వెంకన్న

### టిప్పర్ డ్రైవర్లకు రెస్ట్ షెడ్డు ఏర్పాటు చేయాలి




**టేకులపల్లి, జనవరి21,ప్రజాజ్యోతి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ –టియుసిఐ (అనుబంధం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని 17 మందితో మహాసభ లో ఎన్నుకున్నామని టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యా కుబ్ షావలి తెలిపారు. అనంతరం మోటర్ కార్మికుల మహాసభలో మోటర్ యూనియన్‌ను టియుసిఐ లో విలీనం కొరకు తీర్మానాన్ని చేస్తూ మహాసభ ఆమోదం పొందారు. ఏడుగురు ఆఫీస్ బేరర్లుగా పదిమంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎం.చంద్రశేఖర్, ఓబీ, డ్రైవర్, ఉపాధ్యక్షులుగా, దనసరి రాజేష్ డ్రైవర్ టేకులపల్లి, రాయల సిద్ధు, జూలూరుపాడు ఆటో డ్రైవర్, ప్రధానకార్యదర్శి, పాయం వెంకన్న బాడీ లారీ డ్రైవర్ ఇల్లందు, సహాయ కార్యదర్శులుగా వేల్పుల రమేష్ పాల్వంచ ఆటో డ్రైవర్, కోశాధికారిగా పిల్లి మల్లేష్ ఆటో డ్రైవర్ ఇల్లందు, కార్యవర్గ సభ్యులుగా, గుగులోత్ మాదార్ డ్రైవర్ టేకులపల్లి, కుక్కమూడి ప్రసాద్ ఆటో డ్రైవర్లుగా శంభుని గూడెం, మధు జూలూరుపాడు, కీసరి వెంకటేష్ దమ్మపేట ఆరుగురిని కోఆప్షన్ సభ్యులుగా మహాసభ లో ఎన్నుకున్నారు. ఈ క్రింది ఐదు తీర్మాలను మహాసభల్లో ఆమోదించారు. ఆటో క్యాబ్ మ్యాజిక్ జీవిత చరిత్ర డ్రైవర్లకు 12,000 వెంటనే ఇవ్వాలని, టిప్పర్ డ్రైవర్లకు కేటిసి లో రెస్ట్ షెడ్డు ఏర్పాటు చేయాలని. మోటార్ సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని, అర్హులైన ఆటో మోటార్ డ్రైవర్లకు ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనీ తీర్మానించారు.

## అర్హులకు అన్యాయం జరుగుతుంది

### ఇల్లు ఉన్న వారికే మళ్ళీ కేటాయింపులా..?

### గ్రామసభలో గ్రామస్తుల ఆందోళన



**అశ్వారావు పేట, జనవరి 21, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఈనెల 26వ తేదీ నుండి ప్రవేశపెట్టనున్న నాలుగు ప్రజా సంక్షేమ పథకాల అమలులో అర్హులకు అన్యాయం జరుగుతుందని గ్రామస్తులు నిరసన వ్యక్తం చేసిన ఘటన మండలంలోని గుర్రాలచెరువు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామసభలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు మరో 4 సంక్షేమ పథకాలను ప్రజలకు అందించనుంది. ఈ సంక్షేమ పథకాల అమలు ప్రతి గ్రామపంచాయతీలోనూ గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమక్షంలో అర్హులను ఎంపిక చేసే విధంగా ప్రణాళిక రూపొందించింది. ఈ క్రమంలో మండలంలోని కొన్ని పంచాయతీలలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని గుర్రాలు చెరువు గ్రామ పంచాయతీ వద్ద జరిగిన గ్రామసభలో ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో పంచాయతీలో అనేకమంది అర్హులు ఉండగా అనర్హులను ఎక్కువగా ఎంపిక చేశారని ఒకసారిగా గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు. ఒకసారిగా పలువురు గ్రామస్తులు నిరసన వ్యక్తం చేయడంతో గ్రామసభ రసాభాసగా మారుతున్న సమయంలో తహసిల్దార్ కృష్ణప్రసాద్ కల్పించుకొని అర్హులు ఎవరు ఇబ్బందులు పడవద్దని ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించేందుకు కృషి చేస్తామని పేర్లు రానివారు ఈ గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్తులకు సర్ది చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన విరమించి అరులైన ప్రతి ఒక్కరు మరోసారి దరఖాస్తు చేసుకున్నారు. ఎస్ ఐ యయాతిరాజు తమ సిబ్బందికి తమ సూచనలు సలహాలు ఇస్తూ గ్రామసభలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## గ్రామసభలు నాలుగు రోజులపాటు నిర్వహించాలి

### –సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి

**భద్రాచలం టౌన్, జనవరి 21 ప్రజాజ్యోతి :** సంక్షేమపథకాలలబ్ధిదారులను ఎంపిక చేసేందుకు నాలుగు రోజులపాటు గ్రామసభలు నిర్వహించాలి అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి డిమాండ్ చేశారు. 20 వార్డుల విస్తీర్ణతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అతిపెద్ద పంచాయతీగా ఉన్న భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీలో గ్రామ సభ ద్వారా ఈనెల 26వ తారీకు నుండి ప్రభుత్వం ప్రారంభిస్తున్న నాలుగు పథకాలు నిజమైన అర్హులకు అందాలంటే పట్టణంలోని 20 వార్డులను ఒకరోజు ఐదు వార్డులు చొప్పున నాలుగు రోజులపాటు గ్రామ సభలు నిర్వహించి గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను అదేవిధంగా నూతనంగా దరఖాస్తు చేసుకునే లబ్ధిదారుల జాబితాలను తయారు చేసి పారిదర్శకంగా అర్హులను గుర్తించాలని ఆయన కోరారు. ఇప్పటికే రేషన్ కార్డులు సొంత ఇల్లు లేక వేలాది మంది పేదలు నూతన ప్రభుత్వం పై ఆశగా ఎదురుచూస్తున్నారని అరులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు భరోసా తదితర సంక్షేమ పథకాలు అందాలంటే అధికారులు హడావుడిగా ఒక్కరోజు గ్రామ సభ పెట్టి గందరగోళానికి గురి చేయవద్దని నర్సారెడ్డి హితవు పలికారు. తక్కువ రోజులలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు సర్వే కొరకు అధికారులు బిఎల్ఓ లను ఒత్తిడికి గురి చేయటం సరైనది కాదని బిఎల్వోలు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10:00 దాకా సర్వే చేయాల్సిన పరిస్థితి వస్తుందని అధికారులు గమనించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మరిన్ని రోజులు పొడిగించి అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని లేని పక్షంలో సిపిఐ ఎం ఆధ్వర్యంలో పోరాటాలు ప్రారంభిస్తామని హెచ్చరించారు.



# భద్రాచలం సీఐగా రమేష్

**భద్రాచలం, జనవరి 21 ప్రజాజ్యోతి:**



భద్రాచలం సీఐగా బరపటి రమేష్ మంగళవారం నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సంజీవరావు వరంగల్ ఐజీ కార్యాలయానికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో వరంగల్ ఐజీ కార్యాలయం నుంచి సీఐగా రమేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ ఎస్పీ రోహిత్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత -ఎంవీఐ వెంకటపుల్లయ్య



**భద్రాచలం, జనవరి 21 ప్రజాజ్యోతి:**

రహదారి భద్రత ప్రతిఒక్కరి బాధ్యత అని భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. మంగళవారం కూనవరం రోడ్డులో వాహనదారులతో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంవీఐ మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. హెల్మెట్ ప్రాణాన్ని కాపాడుతుందని, రోడ్డు నిబంధనలు ఖచ్చితంగా పాటించి ప్రమాదాలను నివారించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపవద్దని, ట్రిపుల్ రైడింగ్, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, సిగ్నల్స్ పాటించాలని, ప్రమాదాలు నివారించాలంటే అందరూ రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్ పాటు వాహనదారులు పాల్గొన్నారు.

# క్యాట్ ఒలంపియాడ్ లో " శ్రీ చైతన్య " ప్రతిభ

**భద్రాచలం ,జనవరి 21, (ప్రజాజ్యోతి ):**

క్యాట్ ఒలంపియాడ్ పరీక్ష ఫలితాలలో భద్రాచలం "శ్రీ చైతన్య "విద్యార్థులు అత్యున్నత ప్రతిభను కనపర్చారు .క్యాట్ ఒలంపియాడ్ ఫలితాలలో భద్రాచలం శ్రీ చైతన్య కు చెందిన సి 5కు చెందిన ఏ ప్రద్యుమ్న ,బి శ్రీరామ్ చరణ్ ,కె అన్విత్ రెడ్డి ,వి వి సత్య సాయి అఖిల్ లు ,సి 4 కు చెందిన కె గౌతమ్ సిద్దార్థ్ ,పి హర్షిత లు ,సి 3 కు చెందిన చేతన భూక్యా ,సి 2 కు చెందిన కె శ్రీ రామ్ చరణ్ లు క్యాష్ అవార్డ్ తో పాటు మెడల్స్ ,మెరిట్ సర్టిఫికెట్స్ సాధించగా,51 మంది విద్యార్థులు మెడల్స్ ,మెరిట్ సర్టిఫికెట్స్ ను సాధించారు . మరో 40 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు . ఈ సందర్భంగా శ్రీచైతన్య ప్రిన్సిపాల్ మధు మాట్లాడుతూ భద్రాచలం బ్రాంచ్ విద్యార్థులు క్యాట్ ఒలంపియాడ్ లో ప్రతిభను కనపర్చడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు . అనంతరం క్యాట్ ఒలంపియాడ్ లో ప్రతిభ ను సాధించిన విద్యార్థులు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ మధు ,హై స్కూల్ కోఆర్డినేటర్ వెంకట్ ,హై స్కూల్ డీన్ వెంకటకృష్ణ ,సి బ్యాచ్ ఇంచార్జ్ అజయ్ ల సహకారంతో, మా ఉపాధ్యాయుల ప్రోత్సహంతోనే విజయం సాదించగలిగాం అని అన్నారు .క్యాట్ ఒలంపియాడ్ లో ప్రతిభ ను కనపర్చిన విద్యారులను చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య ,ఏ జియం జయప్రకాష్ లు అభినందించారు .



# దేవస్థానం భూముల ఆక్రమణ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తా

## –ఏపీ ఎస్టీ కమీషన్ చైర్మన్ శంకర్ రావు

**భద్రాచలం, జనవరి 21 (ప్రజాజ్యోతి ):**



ఏపీలోని పురుషోత్తపట్నంలో భద్రాద్రి రామయ్యకు చెందిన భూముల్లో ఆక్రమణల విషయాన్ని పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని ఏపీ ఎస్టీ కమీషన్ చైర్మన్ డీవీజీ శంకర్రావు అన్నారు. మంగళవారం ఆయన భద్రాచలం సీతారామచంద్రస్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన్ను అధికారులు, అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలకగా ధ్వజస్తంభం వద్ద పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ భూముల ఆక్రమణ విషయమై దేవస్థానం అధికారులు ఫిర్యాదు చేస్తే దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని ఆయన చెప్పారు. దేవస్థానం అధికారులు తరచూ పురుషోత్తపట్నంలోని రామయ్య భూములు ఆక్రమణకు గురవుతున్నాయని చెబుతున్నారని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పోలీసులు సత్వరమే పరిష్కరించేలా చూస్తామని దేవస్థానం అధికారులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్చకులతో పాటు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామసభల్లో రసాభాస

## అర్హతలున్నా జాబితాల్లో పేర్లు లేవని అధికారులపై గ్రామస్థుల ఆగ్రహం

## ముత్యాలంపాడు క్రాస్ రోడ్, కుంటల్ల గ్రామ సభలలో అధికారులను నిలదీసిన ప్రజలు

**టేకులపల్లి, జనవరి 21, ప్రజాజ్యోతి:**



రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. అయితే జాబితాల్లో తమ పేర్లు లేకపోవడంతో గ్రామస్థులు అధికారులను నిలదీస్తున్నారు. దీంతో పలుచోట్ల గ్రామసభలు రసాభాసగా మారాయి. మంగళవారం టేకులపల్లి మండలంలో ఉన్న 36 గ్రామపంచాయితీలలో తొలిరోజు 9 గ్రామపంచాయితీలలో 4 అధికారుల బృందాల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ప్రతీ సభలో పథకాల ఎంపిక ప్రజలను గందరగోళానికి గురి చేశాయి. ముత్యాలంపాడు క్రాస్ రోడ్ గ్రామ పంచాయితీలో జరిగిన గ్రామ సభలో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలను చదవగానే సభలో ఉన్న ప్రజలు లబ్ధిదారులలో అర్హులుగా రేకుల ఇల్లు, పెంకుటిళ్లు ఉన్న వారి పేర్లు లేకపోవడంతో ఒక్క సారిగా అధికారులను నిలదీశారు. ఆత్మీయ భరోసా పథకంలో కూడా మాకు న్యాయం చేయాలని, అర్హత ఉన్న జాబితాలో పేర్లు రాలేదు అని అడిగారు. ఎంపీడీవో రవీంద్రావు, ఏడీఏ లాల్చంద లు ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తాము అని తెలిపారు. అధికారులు, పోలీసులు కల్పించుకుని గ్రామస్థులకు సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు. అలాగేకుంటల్ల, సుఖలాంబోడు గ్రామ పంచాయితీలలో జాబితాపై రైతులు భూమి ఉండి కూడా పథకాలలో అర్హత లేదు మాకు పథకాలు వర్తింప చేయాలని కోరారు.

# రాటాల వెంకటేశ్వర్లు భౌతికకాయానికి రేగా నివాళి

**భద్రాచలం టౌన్, జనవరి 21 (ప్రజాజ్యోతి )**



భద్రాచలం పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు రాటాల వెంకటేశ్వర్లు భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మంగళవారం ఆయన నివాసానికి వెళ్లి నివాళులర్పించి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు. మెడికల్ కాలనీలో నివాసముంటున్న రాటాల వెంకటేశ్వర్లు మాస్టారు తన స్వగ్రామమైన కరకగూడెంలో 25 ఏళ్లుగా ఉపాధ్యాయులుగా సేవలందించారని ఆయన మరణం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆరోజు సునీల్ కుమార్, మండల నాయకులు అయినాల రామకృష్ణ. కొల్లిపాక శివ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ బంజారా సంఘం నూతన రాష్ట్ర కార్యదర్శిగా బట్టు వీరన్న నాయక్

**లక్ష్మీదేవి పల్లి, జనవరి 21 ప్రజాజ్యోతి:**



సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కార్యదర్శిగా పాల్వంచ మండలం కరకవాగు గ్రామానికి చెందిన బట్టు వీరన్న నాయక్ నియమిస్తున్నట్టు తెలిపారు. అనంతరం వారికి నియామక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ కొత్తగా నియమకులైన వారు సంఘం నియమ నిబంధనలు లోబడి పని చేయాలని గిరిజన హక్కుల కోసం గిరిజనుల అభివృద్ధి కోసం సంఘం ఆధ్వర్యంలో పాటుపడాలని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన భట్టు వీరన్న నాయక్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన జాతి పక్షాన నిలబడి పోరాటం చేస్తానని సంఘ నియమాలకు లోబడి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోడ మంగ్యా నాయక్. లక్ష్మీదేవి పల్లి మండల నాయకులు బోడా గణేష్ నాయక్. మంగ్యా నాయక్ కోటి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

**భద్రాచలం, జనవరి 21( ప్రజాజ్యోతి ):**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడామండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.